విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 4, జనవరి 2025 | 8 పేజీలు

ఎస్వీ యూనివర్సిటీలో స్క్రాప్ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో గత కొద్దిరోజులుగా అక్రమంగా తరలిస్తున్నటువంటి స్క్రాప్ పై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు డిమాండ్ చేశారు. ఎస్వి యూనివర్సిటీలో కొద్ది సంవత్సరాలు నుండి ఉన్నటువంటి స్క్రాప్‌ని అధికారులు వారి యొక్క ఆదాయ వనరులుగా మార్చుకున్నారని, దాదాపు 60 లక్షల రూపాయల విలువ ఉన్నటువంటి స్క్రాప్ నీ కేవలం 8.10 లక్షల ధరకు అమ్మడం సిగ్గుచేటు అన్నారు. ఎస్వి యూనివర్సిటీలో ఉన్నటువంటి స్క్రాప్ ని ఎటువంటి టెండర్స్ వేయకుండా, పేపర్ ప్రకటన లేకుండా అమ్మేయడం యూనివర్సిటీ ఆస్తిని కొల్లగొట్టడం అవుతుందని వారు మండిపడ్డారు. ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా అంతర్గతంగా చర్చలు జరుపుకొని నచ్చిన వ్యక్తులకి టెండర్లు ఇచ్చి యూనివర్సిటీ అధికారులకి ముడుపులు అందితే చాలు అన్నట్టుగా వ్యవహరించి యూనివర్సిటీ ఆస్తిని పూర్తిగా కొల్లగొట్టడం సరైన పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్క్రాప్ టెండర్ ను రద్దు చేసి సరైన పద్ధతిలో స్క్రాప్ టెండర్ నిర్వహణ జరిపి దోపిడీకి కారణమైనటువంటి వారందరినీ వెంటనే సస్పెండ్ చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

నూతన ఆవిష్కరణలకై పరిశోధనలు అవసరం

కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నూతన ఆవిష్కరణల కోసం పరిశోధనలు అవసరమని తిరుపతి కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్పీబీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరు డాక్టర్ వెంకటేశ్వర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలు రేకెత్తించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సమాజ హితం కోసం వినియోగించుకునేలా ఆవిష్కరణ ఉండాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ఉత్పాదకతను పెంచుకునేందుకు దోహదపడాలన్నారు. విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని పెంపొందించేందుకు తరచూ ఇటువంటి కార్యక్రమాలను పాఠశాల, మండల స్థాయిలలో తరచూ నిర్వహించాలని ఆయన కోరారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆవిష్కరణలను పరిశీలించిన కలెక్టర్ ప్రదర్శనలు ఆలోచన రేకెత్తించేలా ఉన్నాయని అభినందించారు. తాను చదువుకునే రోజులను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగినప్పుడే ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి వ్యక్తిగత, విద్యార్థి సామూహిక, ఉపాధ్యాయ విభాగాల్లో జిల్లాస్థాయి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విజేతలకు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఈవో ప్రభాకర్ రాజు, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రసాద్, ఎంఈవోలు భువనేశ్వరి, అంబటి బాలయ్య, భాస్కర్, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, కృష్ణయ్య మాధవయ్య తదితరులు పాల్గొన్నారు.

సామాన్య భక్తులకు

సులభతరంగా వైకుంఠ ద్వార దర్శనం

వైకుంఠ ఏకాదశి పర్వదినంపై మాస్టర్ డాక్యుమెంట్

పుష్ప, విద్యుత్ దీపాలంకరణల కోసం మైసూర్ నిపుణులు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: శ్రీవారి భక్తులకు జనవరి 10 నుండి 19వ తేదీ వరకు సులభతరంగా వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై ఈవో సుదీర్ఘంగా సమీక్షిం చారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో శుక్రవారం సాయంత్రం జరిగిన సమీక్షా సమావేశంలో జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. తిరుపతి మరియు తిరుమలలో ఎస్ ఎస్ డి టోకెన్ల జారీ, వైకుంఠ ఏకాదశి పర్వదినాన శ్రీవారి ఆలయంలో కైంకర్యాల నిర్వహణ, భక్తుల భద్రత, దర్శనం, వసతి, పార్కింగ్ సౌకర్యాలు, ట్రాఫిక్ నిర్వహణ, అన్నప్రసాదం మరియు ఇతర ప్రధాన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. తరువాత వైకుంఠ ద్వార దర్శనం సందర్భంగా విచ్చేసి భక్తుల రద్దీ కోసం వివిధ పార్కింగ్ ప్రాంతాలను కేటాయించడం ద్వారా ట్రాఫిక్ నిర్వహణనకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకోవాలన్నారు. వైకుంఠ ఏకాదశి ముఖ్యాంశాలతో సమగ్ర మాస్టర్ డాక్యుమెంట్ రూపొందించి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈవోకు అదనపు ఈఓ వివరించారు. ఇది ప్రస్తుత మరియు భవిష్యత్తు సంవత్సరాలకు అవసరాలకు అనుగుణంగా పనిచేస్తుంది. ప్రసిద్ధ మైసూర్ దసరా ఉత్సవాలలో విద్యుత్ దీపాలంకరణలు అందించే మైసూర్ నిపుణులు ఈ సంవత్సరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో విద్యుత్ అలంకరణలు చేయనున్నారు. అదేవిధంగా ప్రత్యేకమైన పౌరాణిక పాత్రలతో కూడిన పూల అలంకరణలు ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామకృష్ణ సీఈ సత్యనారాయణ, ఐటీ జీఎం శేషారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే మహిళలకు ఆదర్శం

మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి నదియా

విశాలాంధ్ర-తిరుపతి: దేశంలో సామాజిక విప్లవానికి పునాదులు వేసిన మహాత్మ జ్యోతిరావు పూలే శ్రీమతి సావిత్రీ బాయి పూలే మహిళా మొదటి ఉపాధ్యాయురాలు కావడం గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి.నదియా, నగర కార్యదర్శి ఎన్ మంజుల తెలిపారు. శుక్రవారం తిరుపతి నగరం 2వ డివిజన్ పరిధిలోని దేముడు కాలనిలో మహిళా సమాఖ్య తిరుపతి నగర సమితి ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి నదియా, నగర కార్యదర్శి ఎన్ మంజుల మాట్లాడుతూ 1831 జనవరి 3వ తేదీన జన్మించిన సావిత్రీ బాయి పూలే కీ ఎనిమిదేళ్ళ వయసులో బాల్య వివాహం జరిగిందని, మహాత్మ జ్యోతిరావు పూలే తన జీవిత భాగస్వామికి విద్య అవసరతను గుర్తించారు, ఆమె కు కూడా ఆసక్తి ఉండడంతో విధ్యావంతురాలిగా చేశారు అని తెలిపారు. సుగుణబాయి సహకారంతో 1847లో మహర్వాడ ఎస్సీ బాలికల పాఠశాలను సావిత్రీ బాయి ప్రారంభించినట్లు గుర్తు చేశారు. బ్రాహ్మణీయ భావజాలంతో ఉన్న మనువాద సిద్ధాంతం మంచిది కాదని ఇప్పుడు వాటిని పాటించాల్సిన అవసరం లేదని రండి చదువుకోండి చేతనిస్తాం చదువు మీకు ఆనందాన్ని విజ్ఞానాన్ని ఇస్తుంది సందేహించకండి అంటూ వాడల్లో తిరిగి ప్రసారం చేస్తూ నచ్చజెప్పి బాలికలను పాఠశాలలకు తోడుకొని పోయి పాఠశాలలో చేర్పించేవారని అన్నారు. సావిత్రిబాయి పూలే లో చదువు జ్ఞానమే కాకుండా సేవా కార్యక్రమం దానధర్మాలు చేయడం మనుషుల్ని మనుషులుగా గుర్తించడం మానవ సంబంధాలు మెరుగుపరచడం

2లో

సామూహిక ధర్నాలను జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపు

విశాలాంధ్ర-తిరుపతి: నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం సాగు భూముల కోసం ప్రతి మండల కార్యాలయం వద్ద జరిగే సామూహిక ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి పిలుపునిచ్చారు శుక్రవారం స్థానిక బైరాగి పట్టణంలోనే సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్యుల సమావేశం జె.తులసి రాజన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేస్తామని ఎన్నికల హామీలను ఇచ్చారని ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తక్షణమే అమలు చేయాలని అందుకోసం అన్ని మండల కేంద్రాల కార్యాలయాల వద్ద సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సామూహిక ధర్నాలను అర్జీలను సమర్పించాలని ఆయన కోరారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఒకే కుటుంబంలో పెళ్లిళ్లు అయినవారు ఉండేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే మూడు సెంట్లు భూమి ఇవ్వాలని అందుకోసం ప్రతి గ్రామంలో వ్యవసాయ కార్మిక శాఖలో ఉన్న కార్యదర్శులు అర్జీలను లబ్ధిదారులకు అందించి వారందరినీ ఆయా తేదీల ప్రకారం జరిగే మండల కార్యాలయం కార్యాలయాల వద్ద ధర్నాలో భాగస్వాములు చేసి సామూహికంగా వినతి పత్రాలు అందించాలని ఆయన సూచించారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ హామీలలో

2లో

సావిత్రి బాయి పూలే మహిళలకు ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి) మనుషుల మధ్య మంచి ప్రేమ తత్వాన్ని ఏర్పాటు చేయడం లాంటి అనేక మంచి కార్యక్రమాలు చేసిన వాళ్లలో సావిత్రిబాయి పూలే మొదటివారిని అన్నారు దేశంలో పేరుకే స్వతంత్రం వచ్చిందే తప్ప బడుగు బలహీన వర్గాల పేదలకు నేటికీ చదువు అందడం లేదని అనేకమంది దళిత గిరిజన మహిళలు చదువుకు దూరంగా సమాజానికి దూరంగా ఉంటున్నారని వారందరికీ కూడా చదువుపై ఆసక్తి కలిగే పద్ధతులలో ప్రభుత్వం చొరవ చూపెట్టి అందరికీ చదువు అన్న నినాదంతో ప్రతి మహిళా చదువుకునే విధంగా చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. తరతరాలుగా ఉన్న అంధకారానికి చరమగీతం పాడి మనువాద పెత్తందారి పోకడలను చిత్తుచేసి నూతన సామాజిక విప్లవానికి పాదులు వేసిన పూలే దంపతులు మహోన్నత ఆదర్శ మూర్తులు నేటికీ ఆచరణలు అనుచరణీయులని గొప్పగా కొనియాడారు మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేల ఆలోచన లను ఆశయాలను మహిళలంతా ముందుకు తీసుకు పోవాలంటే ప్రతి మహిళ బాధ్యతాయుతంగా చదవాలని పిల్లలను చదివించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నగర కార్యదర్శి ఎన్ మంజుల,నాయకురాలు సి. రత్నమ్మ, హరిత, విజయ, అలివేలు దేముడు కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సామూహిక ధర్నాలను జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి) ప్రధానంగా ఇళ్ల స్థలాలు సాగు భూములు ప్రధాన అంశంగా తీసుకొని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం చెప్పారు కానీ ఇంతవరకు అమలు జరగలేదని ఇలాంటి అమలు గాని హామీలు ఇవ్వడం కూటమి ప్రభుత్వానికి మంచిది కాదని ఆయన హెచ్చరించారు అందుకోసం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమాల్లో సమస్యను పరిష్కరించ కాకపోతే పెద్ద ఎత్తున ప్రతిఘటించాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చిన్నం పెంచలయ్య మహేష్ అంకయ్య శ్రీనివాసులు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-ఓజిలి: భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని టిడిపి నాయకులు కొండూరు శంకర్‌రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం భువనగిరి పాలెం గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ ఎంతో కాలం నుండి రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం మండల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని అలాంటి సమస్యలు పరిష్కరించుకునేందుకే ఈ రెవెన్యూ సదస్సు లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేయడం రైతులకు ఒక వరం లాంటిది అని అన్నారు. నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే విజయశ్రీ ఆధ్వర్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. సర్పంచ్, తహసీల్దార్ పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, టిడిపి నాయకులు మల్లి మోహన్, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణలు తొలగించండి: భువనగిరి పాలెం గ్రామములో అనేకమంది ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని వారిని గుర్తించి వారి ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీన పరుచుకుని భూమిలేని నిరు పేదలకు పంపిణీ చేయాలని తాహసీల్దార్ పద్మావతిని గ్రామస్తులు కోరారు. ఒక్కొక్కరు పది ఎకరంలకు పైగా ఆక్రమించు కున్నారని వారు ఇంకా ఆక్రమించుకుంటున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలియజేశారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పలమనేరు: బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి మహాత్మ జ్యోతి బా పూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని పలమనేరులో స్థానిక టవర్ క్లాక్ వద్ద బీసీ ఓబీసీ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను శు క్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ సీఐ నరసింహ రాజు, మండల విద్యాశాఖ అధికారిని శ్రీమతి లీలా రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించే క్రమంలో మొట్టమొదటి ఉపాధ్యాయినిగా సావిత్రిబాయి పూలే చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఆమె జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం చాలా సంతోషదాయ కమన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారిని మరియు ఉపాధ్యాయినులను ఈ సందర్భంగా సన్మానించడం జరిగింది. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఎస్ వి గ్రూప్ అధినేత చాణిక్య సుమారు 400 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ పలమనేర్ నియోజకవర్గ అధ్యక్షులు ఆనంద్ బాబు, మరియు నియోజకవర్గంలోని బీసీ నాయకులు ఆర్‌బిసి కుట్టి పూసల రవి,పురుషోత్తం, ప్రదీప్ బాలసుబ్రమణ్యం స్వతంత్ర బాబు, లోకేష్ ఆచారి, ఈశ్వర్, ప్రకాష్ కృష్ణప్ప, గుర్రప్ప, సోమశేఖర్, గిరిబాబు, నాగరాజు మనోహర్ లతోపాటు నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళలకు స్ఫూర్తి ప్రదాత - సావిత్రిబాయి పూలే

విశాలాంధ్ర-పెళ్లకూరు: తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలు, క్రాంతి మహిళ సావిత్రి బాయి పులే జయంతి మహోత్స వం జరిగినది. ఈ సందర్భంగా సంఘసంస్కర్త, రచయిత్రి స్ఫూర్తి ప్రధాత అయిన సావిత్రిబాయి పూలే జీవితం ప్రతి మహిళకు ఆదర్శమని, ఆమె ఆదర్శాన్ని కొనసాగించడం మనందరి బాధ్యత అని ఎంఇఓ మించల శంకరయ్య తెలిపారు. సావిత్రిబాయి జీవిత చరిత్రను గురించి చక్కగా వివరించారు. సురేష్ ఈ సావిత్రిబాయి జీవితం ఈనాటికి ఏనాటికి స్ఫూర్తి అని రాయపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అల్లెయ్య, ఇతర ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది సీఎంఆర్టీలు పాల్గొన్నారు.

ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లెలో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భం గా మహిళా ఉపాధ్యాయ దినోత్సవమును ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు పరిమిల ప్రసంగిస్తూ విద్యాభివృద్ధికి సావిత్రి బాయి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి భారతి ప్రతిమ పూర్ణిమ విజయలక్ష్మి కవిత స్వర్ణలత అరుణకుమారి ఉమా అరుణ కళ్యాణ భారతి పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పెళ్లకూరు: మండలంలోని బంగారం పేట గ్రామం నందు రెవెన్యూ సదస్సు తాసిల్దార్ ద్వారకానాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ అధికారులు గ్రామాల వద్దకే వచ్చి గ్రామ ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కొరకే పని చేయాలని రెవెన్యూ సదస్సులు పెట్టారని నాగేంద్ర రెడ్డి తెలియజేశారు. అన్నదమ్ముల మధ్య ఇతరుల మధ్య ఏదైనా రెవెన్యూ సమస్య ఉంటే అర్జీల ద్వారా తాసిల్దార్ కు అర్జించుకున్నట్లయితే వెంటనే పరిష్కార మార్గం చూపుతారని దేవ రెడ్డి నాగేంద్ర రెడ్డి తెలియజేశారు. గ్రామంలో గత ప్రభుత్వం రీసర్వే కార్యక్రమం చేపట్టి గందరగోళమైన సర్వే నెంబర్లను సక్రమంగా పరిశీలించి వాటికి అనుకూలంగా ఒకరి నెంబర్ మరొకరికి వెళ్ళినందువల్ల చాలా ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు తెలియజేయగా వెంటనే వీటిని పరిష్కారం మార్గం చూపుతామని తాసిల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ బాయ్, వీఆర్వో వంశీకృష్ణ, రెవెన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆలయ స్థలం దర్జాగా కబ్జా

కూటమి ప్రభుత్వంలోను 'బరి'తెగించిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆలయ స్థలాన్ని దర్జాగా కబ్జా చేయేశారు. ఇనుప కమ్ములతో కంచె ఏర్పాటు చేసి స్వాధీనపరచుకున్నారు. కూటమి ప్రభుత్వంలోను వైసీపీ నేతల 'బరి'తెగింపు శ్రీకాళహస్తి మండలంలో వెలుగుచూసింది. తొండమనాడు గ్రామం నుండి రామలింగాపురం గ్రామానికి వెళ్లే మార్గంలో పుట్లాలమ్మ ఆలయాన్ని అనుకుని పురాతనకాలం నాటి ధర్మరాజులస్వామి ఆలయం ఉంది. ఈ ఆలయం పరిసరాల్లో విశాలమైన స్థలం ఉంది. ఈ గ్రామానికి చెందిన వైసీపీ నేతలు ఆ స్థలాన్ని దర్జాగా ఆక్రమించేశారు. ఇనుప కమ్ముల కంచెను ఏర్పాటు చేసి స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆ ఆలయానికి వెళ్లడానికి దారిలేకుండాపోయింది. ఈ విషయమై ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలోనే ఇలా దర్జాగా ఆలయ స్థలాన్ని కబ్జా చేశారంటే వైసీపీ పాలనలో ఏ మేరకు అక్రమాలకు పాల్పడ్డారోననే అనుమానాలకు తెరతీస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి ధర్మరాజుల ఆలయ స్థలాన్ని కాపాడి కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఆ వైసీపీ నేతలపై విచారణ చేస్తే ఎన్నో అవినీతి, అక్రమాలు వెలుగుచూస్తాయని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరి అధికారులు ఏ మేరకు చర్యలు చేపడతారో వేచి చూడాల్సి ఉంది.

నేటి మహిళలకు సావిత్రిబాయి జీవితం ఆదర్శం

విశాలాంధ్ర-కార్వేటి నగరం: స్త్రీ విద్య సాధికారత కోసం జీవితాన్ని త్యాగం చేసిన సావిత్రిబాయి పూలే జీవితం నేటి ప్రతి మహిళకు ఆదర్శం అని బియ్యం పురం ప్రధానోపాధ్యాయులు కేశవులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బియ్యం పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ త్యాగరాజు మరియు ఉపాధ్యాయులు సరస్వతి, హరిత, మాలతి, సుమతి మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఆధునిక భారత చరిత్రలో ఎప్పటికీ ఒక ధ్రువ తారాగా వెలుగొందుతారని సీనియర్ ఉపాధ్యాయిని హరిత సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర విశేషాలను వివరించారు. ప్రతి విద్యార్థి బాధ్యతగా చదివి ఉన్నత శిఖరాలను అందుకున్నప్పు డే నిజమైన నివాళి అని ఆంగ్ల ఉపాధ్యాయురాలు సరస్వతి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం రెడ్డి వెంకట రమణయ్య, ఢిల్లీ బాబు, చి న్నయ్య శెట్టి తిరుమల రాజు, రంజిత్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు ఆదిశంకరలో కోడ్నెస్ట్ డ్రైవ్ విజయవంతం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు ఆదిశంకర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రాంగణంలో కోడ్నెస్ట్ సంస్థ 2025 బ్యాచ్ విద్యార్థుల కోసం ప్రత్యేక నియామక డ్రైవ్‌ను నిర్వహించింది. ఈ డ్రైవ్ "ట్రైన్ అండ్ హైర్" కార్యక్రమం కింద జరిగింది, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణతో పాటు 30 లక్షల వరకు ప్యాకేజీతో ఉన్న ఉద్యోగ అవకాశాలను కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం.ఈ నియామక ప్రక్రియలో గ్రూప్ డిస్కషన్, టెక్నికల్ ఇంటర్వ్యూ అనే రెండు దశలు నిర్వహించబడాయి. మొత్తం 27 మంది విద్యార్థులు ఈ ఎంపిక దశలను విజయవంతంగా పూర్తి చేసి కోడ్నెస్ట్ సంస్థలో ఉద్యోగ అవకాశాలను పొందారు. ఈ డ్రైవ్ విద్యార్థులకు శిక్షణతో పాటు ప్రతిష్టాత్మక ఉద్యోగ అవకాశాలను అందించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఉద్దేశం. ఈ కార్యక్రమంలో కోడ్నెస్ట్ సీఈఓ ప్రభాకరం, కాలేజీ చైర్మన్ వంకి పెంచలయ్య వైస్ చైర్మన్ వంకి అనూష, ప్రిన్సిపాల్ డాక్టర్ వేణు మాధవ్, ప్లేస్మెంట్ ఆఫీసర్ అర్చన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామయ్య పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్‌లు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

విశాలాంధ్ర-చిత్తూరు: ల్యాబ్ టెక్నీషియన్లు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ము సమావేశం హాల్ నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అనిల్ కుమార్ సంయుక్త నిర్వహణలో ల్యాబ్ టెక్నీషియన్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ రెండు వారాలు నుంచి దగ్గు ఉన్న ప్రతి కేసును, పీహెచ్సీ కి వచ్చే ఓపీలో 10 శాతం ఓపీని తప్పనిసరిగా టిబి పరీక్షలు చేయాలన్నారు. అలాగే పి హెచ్ సి నందు ప్రతి ఆశ కార్యకర్త ప్రతివారం గల్ల పరీక్ష కిట్ల ద్వారా అనుమానిత కేసుల నుంచి గళ్ళ సేకరించి పిహెచ్సీ నందు పరీక్షించాలి. డాక్టర్లు సూపర్వైజర్లు వీటన్నింటినీ మానిటర్ చేస్తూ పాజిటివ్ వచ్చిన పేషెంట్స్ కి చికిత్స ప్రారంభించి పూర్తి అయ్యేటట్లు చూడాలి. 2025 కు టీబీ లేని సమాజ స్థాపనే అందరి ధ్యేయం అని తెలిపారు. అలాగే అక్కడక్కడ మలేరియా, డెంగు కనిపిస్తున్నందున రక్త పరీక్షలు విరివిగా చేపట్టాలని పీల్ నందు ఆర్డిటి కిట్లు ద్వారా రక్త పరీక్షలు పరీక్షించాలన్నారు. ఆర్టిటి కిట్ల నందు డెంగు పాజిటివ్ వస్తే ఎలిసా పరీక్షకు జిల్లా ఆసుపత్రికి పంపి పరీక్షించి కన్ఫామ్ చేసి వెంటనే చికిత్స ప్రారంభించేటట్లు చూడాలన్నారు. తద్వారా డెంగ్యూ మరణాలు లేకుండా చూడొచ్చని తెలిపారు. ప్రతికేసును ఐహెచ్ఐపి పోర్టల్ నందు నమోదు చేయాలన్నారు. దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు పారామెడికల్ సిబ్బంది ద్వారా గ్రామాల్లో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ రామచంద్ర రెడ్డి, సబ్ యూనిట్ అధికారులు రామకృష్ణ, శివకుమార్ జిల్లాలోని పిహెచ్‌సిల నుంచి ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి హుండీ ఆదాయం రూ.1.76 కోట్లు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,76,75,333లు వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పై ఆదాయంతో పాటు 73 గ్రాముల బంగారం, 478.55 కిలోల వెండి, 186 నోట్లు విదేశీ కరెన్సీ వచ్చింది. గత నెల 4వ తేదీ నుంచి 30రోజుల వ్యవధిలో ఈ ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలియచేశారు.

సావిత్రిబాయి పూలే సేవలు ఆధర్శనీయం

విశాలాంధ్ర-తొట్టంబేడు: సావిత్రిబాయి పూలే సేవలు ఆదర్శనీయమని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. తొట్టంబేడు మండలం గుండేలిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి ఆమె అన్నారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారన్నారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేశారన్నారు. సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడవాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి.చెంచయ్య, గణిత ఉపాధ్యాయులు మునీశ్వరరెడ్డి, ఈశ్వరరెడ్డి, రమాదేవి, భాస్కరయ్య, శ్రీకర్, ఢిల్లీబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొన్నాలమ్మ ఆలయంలో ధనుర్మాస పూజలు



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం పానగల్ వద్ద వెలసిన పొన్నాలమ్మ ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉభయదారులచే అమ్మవారికి పూజలతో పాటుగా అభిషేకం, అర్చన, నైవేద్యం, అఖండ హారతి జరిగింది. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

మరకాల కుప్పం ప్రధానోపాధ్యాయురాలికి జాతీయ మహిళా ఉపాధ్యాయనీ అవార్డు

విశాలాంధ్ర-గుడిపాల: సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యా యుల దినోత్సవ వేడుకలు శుక్రవారం తిరుపతి సేనెట్ హాల్, ఎస్వియూలో జరుపుకున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా లోని మండలాలలో ఉత్తమ ఉపాధ్యా యుని లను ఎంపిక చేశారు అందులో ఎంపికైన గుడిపాల మండల మరకాలకుప్పం గ్రామ ఎం.పీ. పీ.ఎస్ ప్రధానోపాధ్యాయురాలు జె.లక్ష్మీదేవిని ఎంపిక చేసి అవార్డు బహుకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు హసన్ భాష, యం.గణపతి, ఇతర ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

చిత్తూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా శంకర్ నాయుడు

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా శంకర్ నాయుడు ఎన్నికయ్యారు. శుక్రవారం చిత్తూర్ బార్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహించారు. ఇందులో భూ ప్రసన్న ఉపాధ్యక్షులు, సురేష్ రెడ్డి కార్యదర్శిగా, ఆనందన్ ట్రెజరర్‌గా, రవిచంద్రన్ లైబ్రేన్‌గా, రాజచంద్ర యాదవ్ కల్చర్ సెక్రటరీగా ఎన్నికయ్యారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

విశాలాంధ్ర-గంగవరం: తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించిన సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు పి.తులసినాథం నాయుడు మాట్లాడుతూ.. సావిత్రీ బాయిని ఆదర్శంగా తీసుకుని సమాజాన్ని చైతన్యపరచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, యల్లంపల్లి నరేంద్రబాబు, చంద్రశేఖరయ్య, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తిలు పాల్గొన్నారు.

బొజ్జల బృందమ్మ దాతృత్వం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ తన దాతృత్వం చాటుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్పీబీఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఏడవ తరగతి చదువుతున్న పి.చరణ్ అనే ప్రత్యేక ప్రతిబావంతుడు తన ప్రదర్శనతో అందరనీ ఆకట్టుకున్నాడు. చరణ్ ప్రదర్శన తిలకించిన బొజ్జల బృందమ్మ మంత్ర ముగ్ధురాలయ్యారు. ప్రత్యేక ప్రతిభావంతుడు అయినప్పటికీ చరణ్ అద్భుతంగా నృత్యం చేయడంతో అతనికి బొజ్జల బృందమ్మ రూ.10వేలు బహుమానంగా ఇచ్చారు. భవిష్యత్తులో చరణ్ చదువులకు ఆర్థిక సాయం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. బొజ్జల బృందమ్మ దాతృత్వాన్ని పలువురు కొనియాడారు.

సర్వీస్ ప్రొవైడర్ల రిజిస్ట్రేషన్‌కు అవకాశం

కమిషనర్ పి.నరసింహ ప్రసాద్

విశాలాంధ-చిత్తూరు: జీవనోపాదులను మెరుగుపరచడం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మెప్మా ఆధ్వర్యంలో హెూం ట్రయాంగిల్ యాప్ సంస్థతో కలిసి సేవలందించేందుకు సర్వీస్ ప్రొవైడర్ల రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పిస్తున్నట్లు నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణాల్లోని గృహాల్లో ఎలక్ట్రికల్ సర్వీసింగ్, ప్లంబింగ్, వడ్రంగి వంటి గృహ సంబంధిత సేవలు అందించేందుకు వీలుగా సర్వీస్ ప్రొవైడర్లను గుర్తించి, రిజిస్ట్రేషన్ చేసి, వారికి శిక్షణ అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. హెూమ్ ట్రయాంగిల్ యాప్ ద్వారా వినియోగదారులకు సేవలు అందించేందుకు వీలుగా యాప్ పనిచేస్తుందన్నారు. ఈ యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం, వినియోగించడం ద్వారా ఉపాధి పొందేందుకు అవకాశం ఉందన్నారు. సర్వీస్ ప్రొవైడర్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈనెల 10వ తేదీన నగరపాలక కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు నగరపాలక కార్యాలయంలోని మెప్మా విభాగాన్ని సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాలోత్సవ వేడుకలలో విజేతలుగా నిలిచిన ఆర్కే చిన్నారులు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి బాలోత్సవ వేడుకలలో ఆర్కే అబాకస్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. బాలోత్సవ వేడుకలలో విజేతలుగా నిలిచిన ఆర్‌కె అబాకస్ విద్యారులను ఆర్. కె గ్రూప్ అఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి, తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ విమల మాట్లాడుతూ తిరుపతి బాలోత్సవ పండుగలో నెహ్రూ మున్సిపల్ స్కూల్లో వేమన విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో కనుల విందుగా వేడుకలు జరిగాయని ఇందులో వేల సంఖ్యలో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థినులు ఆర్.యశితా రెడ్డి డ్రాయింగ్ అండ్ పెయింటింగ్‌లో ప్రథమ బహుమతి, తాతిరెడ్డి వేద హర్షిత రెడ్డికి మట్టితో బొమ్మలు చేయడంలో ద్వితీయ బహుమతి, ఏడవ తరగతి చదువుతున్న సోమ సారిష్ మెమరీ టెస్ట్‌లో ద్వితీయ అవార్డు, మరొక విద్యార్థిని వెంకటగిరి నైసిక క్లాసికల్ డాన్స్ నందు ద్వితీయ అవార్డును స్వంతం చేసుకున్నట్లు తెలిపారు. బాలోత్సవ వేడుకలలో మా విద్యార్థులు విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బాలోత్సవ పండుగలో మా పిల్లలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, అవార్డులు సొంతం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీ అనగానే రెడ్డప్ప, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భూముల రక్షణకు 'స్వామిత్వ'

విశాలాంధ్ర-గూడూరు: భూముల రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వామిత్వ కార్యక్రమం చేపట్టిందని జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్, డి.ఎల్.పి.వో వెంకట రమణ, గూడూరు ఎంపీడీవో మధుసూదన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం గూడూరు పట్టణం లోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, సర్వేర్లకు, అసిస్టెంట్లకు స్వామిత్వ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆస్తులపై స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించు టకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పారదర్శకంగా స్వామిత్వను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి మోహన్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: భూ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులు శుక్రవారంతో ముగిశాయి. మండలంలోని తలారి వెట్టు గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రసాద్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ రెవెన్యూ సర్వీసులు అనేకమైన భూ సమస్యలుకి వినతి పత్రాలు అందజేశారు. రెవిన్యూ అధికారులకి భారం, శ్రమ ప్రయాస మిగిలింది. సమస్యలపై వినతిపత్రం అందిస్తున్న రైతులు. నవంబర్ 6వ తేదీ నుండి ప్రారంభమైన సదస్సులు జనవరి 3వ తేదీన ముగిశాయి. రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎస్సై విశ్వనాథ్ నాయుడు, కన్నయ్య నాయుడు, కార్తీక్ నాయుడు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు గంగ ఈఈకి సన్మానం

విశాలాంధ్ర-తొట్టంబేడు: సూళ్లూరుపేట డివిజను నుంచి శ్రీకాళహస్తికి బదిలీపై వచ్చిన తెలుగుగంగ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రత్నారెడ్డిని అతని కార్యాలయంలో శుక్రవారం పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను ముక్కంటి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రైతుల శ్రేయస్సుకు సహకరించాలని ఈ సందర్భంగా వారు ఈఈ రత్నారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు గాలి మురళినాయుడు, సీనియర్ కాంట్రాక్టరు నారాయణ రెడ్డి, అధికారులు గుణశేఖర్, వేణు, కృష్ణయ్య, చెంచయ్య, దేశయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అనుమాన స్పదస్థితిలో విద్యార్థి మృతి

విశాలాంధ్ర-కార్వేటినగరం: అనుమాన స్పద స్థితిలో విద్యార్థి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఓ గ్రామంలో శు క్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.... మండల పరిధిలోని ఓ గ్రామంలో ఓ ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి మధ్యాహ్న భోజనం కోసం ఇంటికి వచ్చారు. అయితే ఆ విద్యార్థి తల్లి టైలరింగ్ పనిలో నిమగ్నమై భోజనం పెటుకుని తిను అన్నట్లు సమాచారం. దీంతో ఇంటి లోపలకి వెళ్లిన విద్యార్థి పాఠశాల వెళ్లే సమయం గడుస్తున్న ఎంతకీ బయటకు రాకపోవడంతో ఇంటిలోకి వెళ్లి చూసిన తల్లికి విద్యార్థి ఫ్యాన్కు ఉరివేసుకుని విగతజీవిగా కనిపించడంతో తల్లడిల్లిపోయిన తల్లి బోరున విలపించడంతో సమీపంలోని వారు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థి మృత దేహాన్ని కిందకి దించినట్లు సమాచారం. విద్యార్థి ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

అగర్వాల్ స్టీల్ ఫ్యాక్టరీ ఫర్నేస్ బాయిలర్ పేలి చనిపోయిన

సిపాయిలాల్ కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర-తిరుపతి: అగర్వాల్ స్టీల్ ఫ్యాక్టరీ ఫర్నేస్ బాయిలర్ పేలి చనిపోయిన సిపాయిలాల్ కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని తీవ్రంగా గాయపడి హాస్పిటల్లో ఉన్న 5 మంది కార్మికులకు 25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించి వైద్య ఖర్చులు యాజమాన్యమే భరించాలని ఏఐటియుసి నగర సమితి ఆధ్వర్యంలో డిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగిందని నగర ప్రధాన కార్యదర్శి ఎన్డి రవి తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి కే.రాధాకృష్ణలు మాట్లాడుతూ జనవరి ఒకటో తేదీన రాత్రి పది గంటల ప్రాంతంలో అగర్వాల్ స్టీల్ ఫ్యాక్టరీలో 30 టన్నుల కెపాసిటీ గల ఫర్నేష్ బాయిలర్ పేలి సిపాయిలాల్ (29) మృతిచెందగా పదిమందికి పైగా తీవ్ర గాయాలయ్యాయన్నారు. దీంతో వారి కుటుంబాలు రోడ్డు మీద పడ్డాయి. సిపాయి లాల్ పెళ్లికాని యువకుడు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు ఉన్నారు. ఫ్యాక్టరీలో పని చేస్తున్న 650 మంది కార్మికులకు కార్మిక చట్టాలు అమలుపరచాలి. రెగ్యులర్ గా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి- సేఫ్టీ పరికరాలు అందరికీ ఇవ్వాలి కచ్చితంగా అందరూ వేసుకునేలా ఫ్యాక్టరీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలి కానీ అలాంటి చర్యలను ఫ్యాక్టరీ యాజమాన్యం తీసుకోవడం లేదు నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. సూళ్లూరుపేట నియోజకవర్గం పెళ్లకూరు మండలం పెన్నే పల్లి గ్రామం వద్ద గల ఎంఆర్ అగర్వాల్ కంపెనీ లో జరిగిన ప్రమాద ఘటనను ఫ్యాక్టరీని నిన్న గురువారం ఏఐటీయూసీ జిల్లా నాయకత్వం పరిశీలించడం జరిగింది. సిపిఐ సూళ్లూరుపేట నియోజకవర్గ కార్యదర్శి సుధాకర్ రెడ్డి ఏఐటియుసి తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవిలు మాట్లాడుతూ ఫ్యాక్టరీలో 650 మంది వరకు పనిచేస్తున్నారని ఇందులో 600 మంది వరకు బీహార్ మధ్యప్రదేశ్ ఒరిస్సా ప్రాంతాల నుండి తీసుకువచ్చి తక్కువ వేతనాలతో ఎక్కువ సమయం పని చేయించుకుంటూ కార్మిక ఆర్థిక దోపిడీని యాజమాన్యం చేస్తుంది అధికారులు మౌనంగా చూసి చూడకుండా ఉంటున్నారని కార్మికులకు సేఫ్టీ పరికరాలు కూడా అందివ్వడం లేదని 2008 సంవత్సరంలో ఫ్యాక్టరీని ప్రారంభించి16 సంవత్సరాల కాలంలో మూడు యాజమాన్యాలు మారాయని అయితే కార్మికుల తలరాత మాత్రం మారడం లేదని 12 గంటలు పని చేయించుకుని 16 వేల రూపాయలు చేతిలో పెడుతున్నారని ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కానీ ఈఎస్ఐ సౌకర్యం గాని లేవని ఏ ఒక్క కార్మికుడికి కూడా గుర్తింపు కార్డు లేదని. పనిచేయిస్తున్న 650 మంది కార్మికులకు నలుగురు కాంట్రాక్టర్లు ఉన్నారని ఆ రకంగా ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు తప్పించుకోవడం కోసం. కార్మిక చట్టాల నుండి తప్పించుకోవడం కోసం కాంట్రాక్టర్ల కింద కార్మికులను చేర్చి కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని కనీసం గౌరవంగా కూడా చూడటం లేదని, వీటన్నింటిపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని తిరుపతి జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అలాగే కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ తక్షణమే ఫ్యాక్టరీని పరిశీలించాలని.. చనిపోయిన సిపాయిలాల్ కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని తీవ్రంగా గాయపడ్డ ఆరు కుటుంబాలకు 25 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించి వైద్య ఖర్చులు మొత్తం యాజమాన్యమే భరించాలని ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభం చేసే కొరకు అక్కడ పనిచేస్తున్న కార్మికులందరికీ భోజన ఏర్పాటును యాజమాన్యం భరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ నాగేంద్ర కె వై రాజా వైఎస్ మణి. శ్రీరాములు గోవిందస్వామి చంద్రబాబు నాయకులు మహేంద్ర రమణయ్య మహేష్ శ్రీనివాసులు సురేష్ బాబు శెట్టిపల్లి రవి. అల్లా బకాష్ రైల్వే బాల వెంకటేష్ సురేష్ ఏపీ బాల. ఎల్ కె నాయుడు. రాము మరియు ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తహసీల్దార్‌లను విధుల నుంచి తొలగించాలి

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు నియోజకవర్గం లోని గంగవరం, పెద్దపంజాని మండలం తహసీల్దార్లు మద్యం సేవించి అసభ్య పదజాలం తో వీధి రౌడీలు లాగా వ్యవహరిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారి క్రిష్ణ కుమార్ పై రక్త గాయాలు అయ్యే వరకు దాడి చేసిన వారిని శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని జిల్లా బిసి ఫ్రంట్ నాయకులు డిమాండ్ చేశారు. అందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్లపై పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్డీవో గంగా భవానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారులు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి మండల కేంద్రానికి వివిధ సమస్యలపై వినతులు ఇచ్చేందుకు వచ్చే ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీ పేద బడుగు బలహీన వర్గాలు సమస్యల పరిష్కారం కొరకు తహశీల్దారు కార్యాలయానికి వస్తూ ఉంటారన్నారు. వారి వినతిపత్రాలు పరిశీలించకుండా అర్జీదారులపై అనుచిత వ్యాఖ్యలు పలుకుతూ అసభ్యంగా ప్రవర్తిస్తూ వీధి రౌడీల్లా మద్యం సేవించి అమర్యాదగా మాట్లాడే విధంగా వ్యవహరిస్తూ న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కారం చూపక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి. ఫ్రంట్ అధ్యక్షులు పూలే గోవిందస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేరంగుల సుబ్రమణ్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వెంకట్రమణ, పలమనేరు పట్టణ అధ్యక్షులు జి. లక్ష్మీపతి యాదవ్, గౌరవ అధ్యక్షులు వి. నంజాండప్ప, నియోజకవర్గ మండల బి.పి. ఫ్రంట్ నాయకులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలను నెరవేరుద్దాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సావిత్రి బాయి పూలే ఆశయాలను నెరవేరుద్దామని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం నేతలు పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణం పూసలవీధిలో టీడీపీ బీసీ విభాగం వారు నిర్వహించారు. ఇందులో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ... విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి అన్నారు. 'మనకున్నది ఒకే ఒక శత్రువు. ఆ శత్రువే అజ్ఞానం. విద్యావంతులమై ఆ శత్రువుని తుదముట్టించడమే మన లక్ష్యం' అని సావిత్రిబాయి పూలే నినదించారన్నారు. మహిళల జీవితాల్లో విప్లవాత్మకమైన చైతన్యం తీసుకువచ్చిన ధీశాలి సావిత్రిబాయి అని వారు కొనియాడారు. తన లక్ష్య సాధన కోసం తుదిశ్వాస వరకు ఆమె శ్రమించారన్నారు. సావిత్రిబాయి స్ఫూర్తిని కొనసాగించడమే మనం అర్పించే ఘన నివాళి అని టీడీపీ నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమేష్ రావు, మిన్నల్ రవి, నెమళ్లూరు బుజ్జి, రామచంద్రయ్య, బీమాల భాస్కర్, మణి, కోట చంద్రశేఖర్, మునిరాజా యాదవ్, సయ్యద్ చాంద్ బాషా, నూర్ మొహమ్మద్, సులేమాన్, జయశ్యామ్, పూల శేఖర్, శేషు, రమేష్, కృష్ణమూర్తి, వెంకటస్వామి, ప్రభాకర్, గోపి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకి ఘన నివాళి

విశాలాంధ్ర-పుత్తూరు: సమాజ నిర్మాణంలో మహిళా ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి అన్నారు రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా అధిక శాతం మహిళలే ఉపాధ్యాయులుగా పని చేయడం వల్ల బాలికా విద్య వ్యాప్తి చెందిందని ప్రిన్సిపాల్ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన బాలికల కొరకు అనేక బాలికల పాఠశాలలు నెలకొల్పి, వారి విద్య కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జన్మదినమైన జనవరి 3వ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటారు ఈ సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి కళాశాలలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పుష్ప మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల మహిళా అధ్యాపకులతో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయాల సాధన కోసం అందరూ కృషి చేసి బాలిక విద్యను వ్యాప్తి చేయాలని కోరారు సమాజంలో అనేక రకాల ఆటంకాలు ఎదురైనప్పటికీ ధైర్యాన్ని కోల్పోకుండా విద్యను పేద బడుగులకు అందించిన సావిత్రిబాయి పూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ కోటేశ్వరయ్య, వి.వీరయ్య, అధ్యాపకులు డాక్టర్ ఆర్‌బి వాణిశ్రీ, డాక్టర్ పి.సుజన, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వాసవి, డాక్టర్ ఎం.షర్మిల, డాక్టర్ ఏ.దేవకి ఎస్. పద్మావతి, డాక్టర్ సుజల, డాక్టర్ గాయత్రి సావిత్రి, డాక్టర్ పి.వరలక్ష్మి గౌరీ, డాక్టర్ వసంత కుమార్ డాక్టర్ జై.కోటేశ్వరరావు తదితరులు మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గూడూరు: గూడూరులోని చర్చ్ కాంపౌండ్‌కి చెందిన అనిమి సుకుమార్‌కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 59 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే సునీల్ కుమార్ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ సిఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

టాక్సీ డ్రైవర్లకు పోలీసులచే అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమలలోని వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలోని టాక్సీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం చేయడం జరిగిందిఇన్నర్ రింగ్ రోడ్డు లో ఉన్న అన్ని పార్కింగ్ స్థలాలను ఖాళీ చేయాలని ప్రతి టాక్సీ ఇన్నర్ రింగ్ రోడ్ లోకి రాకుండా ఔటర్ రింగ్ రోడ్ లోనే పెట్టుకోవాలని భక్తుల నుండి అధిక చార్జీలు వసూలు చేయకూడదని వారికి కౌన్సిలింగ్ చేయడం జరిగింది. నిబంధనను అధికమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని తిరుమలలోని టాక్సీ డ్రైవర్లకు సూచించారు.

ప్రతి రెవిన్యూ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తాం

విశాలాంధ్ర-పాలసముద్రం: ప్రతి రెవిన్యూ సమస్యను పరిష్కరించడానికి చేస్తామని తాసిల్దార్ అరుణ కుమారి అన్నారు గ్రామ రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం నాడు ఎస్ఆర్ఆర్ కండిగ వన దుర్గాపురం గ్రామ రెవెన్యూ పరిధిలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో జరిగిన రీ సర్వేలో ఏమైనా తప్పులు జరిగి ఉంటే వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం గ్రామ రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు రైతులకు ఏమైనా రెవిన్యూ సమస్యలు ఉంటే వాటిని అర్జీల ద్వారా తెలియజేస్తే వాటిని వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మండల సర్వేర్ గణేష్ ఆర్ ఐ దేవి వీఆర్వో వెంకటాచలం పాల్గొన్నారు

పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-పుత్తూరు : పుత్తూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జరిగిన మండల స్థాయి పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణ కార్యక్రమానికి, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్‌లకు శిక్షణ కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ అబ్జర్వర్ డాక్టర్ పెంచలయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పట్టణములో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వము ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. అందువల్ల విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దల సహకారంతో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లినప్పుడే, ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి పదంలో ముందుకెళ్తాయని తెలియజేశారు. ఈ శిక్షణ తీసుకున్న తర్వాత, సోమవారము పాఠశాల స్థాయిలో మీటింగ్ ఏర్పాటు చేసుకొని పాఠశాల అభివృద్ధి చేయుటలో కీలక పాత్ర పోషించాలని చైర్మన్ లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు సురేష్ , మండల విద్యాశాఖ అధికారులు తిరుమల రాజు, బాలసుబ్రమణ్యం, నోడల్ ప్రధానోపాధ్యాయులు ఆనందబాబు రిసోర్స్ పర్సన్‌లు లత, రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

విశ్వం స్కూల్లో ఘనంగా మహిళా ఉపాధ్యాయు దినోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి: స్థానిక జీవకోనలోని విశ్వం హై స్కూల్ నందు సావిత్రి బాయి పూలే 194వ జయంతి కార్యక్రమం బిసి కులాల సమన్వయ కమిటీ వారి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ కులాల సమన్వయ కమిటీ తిరుపతి జిల్లా చైర్మన్ బీవీ కేశవులు ఉడయార్,సీనియర్ న్యాయవాది రమణ య్య,ఓ రాజమాణిక్యం పాల్గొని మహిళా ఉపాధ్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును డి .సారా కు ప్రదానం చేసి దుశ్శలవతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్. విశ్వనాధ రెడ్డి, ఉపాధ్యాయులు సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఆమెకు సత్కరించడం జరిగినది.

భవిష్యత్ తరాలకు బాటలు వేసిన ధీర వనిత సావిత్రిబాయి పూలే

బాలుర గురుకులం పూలే వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు:మహిళలకు సమాజంలో విద్యతోపాటు సమాన హక్కులు,అవకాశాలకోసం భవిష్యత్ తరాలకు బాటలు వేసిన ధీర వనిత సావిత్రిబాయి పూలే అని ఎమ్మెల్యే ఆదిమూలం కొనియాడారు.సత్యవేడు మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం జరిగిన జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజర య్యారు.ఈ నేపథ్యంలో పాఠశాల ప్రధానాచార్యులు సత్యనారా యణ,చైర్మన్ సురేష్, ఉపాధ్యాయులు తదితరులతో కలిసి సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులు,అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే ఇద్దరూ సమ సమాజ స్థాపన కోసం అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ముఖ్యంగా మహిళా వికాసం కోసం ఎనలేని కృషి చేశారని కొనియా డారు. సత్యవేడు మహాత్మ జ్యోతిరావు పూలే బాలురు గురుకుల పాఠశాలను ఇంటర్మీడియట్ స్థాయి వరకు అప్ గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలమును పాస్టర్ యాజమాన్యం విన్నవిం చింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఆదిమూలం వెంటనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను ఫోన్ ద్వారా సంప్రదించారు. ఇంటర్మీ డియట్ వరకు బాలుర గురుకుల స్థాయిని పెంచే విషయంలో మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన చెప్పారు.పాఠశాల ఆవరణలో 38 సంవత్సరాల క్రితం నిర్మించిన తెలుగుగంగ కార్యాలయ భవనాలు శిధిలావస్థకు చేరి కూలిపోయే స్థితిలో ఉందని, ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని వెంటనే ఈ భవనాలను కూల్చి వేయాలని ప్రిన్సిపల్ సత్యనారాయణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్కు ఫోన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్,ఎంఈఓ రవి, టిడిపి నాయకులు పరమశివం,మురళి (కోళ్ల చిన్న), రమణ, ధనశేఖర్,ఆరుళ్,బీటీఎస్ రెడ్డి, జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల రుచికరమైన భోజనం అందించాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన తోపాటు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం కోరారు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం పాఠశాల విద్యా కమిటీ ఉప చైర్మన్ గంధం చెంగయ్య, ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో పాటు భోజనం కూడా చేశారు . ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధనా విధానం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె రమణయ్య ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-తడ : చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని తడ మండల పరిధిలోని కారూరు పంచాయతీ కాసింగాడు కుప్పం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘురామయ్య మాట్లాడుతూ బీద బలహీన వర్గాల చదువుల కోసం అణగారిన అల్ప సంఖ్యాక వర్గాల కోసం నిలబడి పోరాడి రూపురేఖలు మార్చిన విద్యా శిల్పి సావిత్రీబాయ్ పూలే చేసిన సేవలను కొనియాడుతూ ప్రసంగించారు ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాళ్ళు పద్మజారాణి సంధ్యా లక్ష్మి లను శాలువా వేసి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కలిముల్లా ,సుధాకర్, సుబ్రహ్మణ్యం, తిరుపతి ,వి ఎస్ ఆర్ దాస్, పార్వతి పంచాయతీ వార్డు మెంబర్ ఇంద్ర, ఆశా వర్కర్ సంగీత పాల్గొన్నారు.

కల్వర్టుకు మేస్త్రీ జయ చంద్ర స్వచంద సేవ

విశాలాంధ్ర-పుత్తూరు : పుత్తూరు పట్టణంలోని శెంగుంద వీధి ప్రారంభంలో కల్వర్టు కొంతకాలం క్రితం కుంగిపోయి ఉంది. దీంతో ఆ వీధిలోకి రాకపోకలకు ఇబ్బందిగా ఉండడంతో, జయ చంద్ర మేస్త్రి శు క్రవారం ఉచితంగా తనవంతు సేవ చేశారు. కుంగిన కల్వర్ట్ నిర్మాణంకు కావాల్సిన,మెటీరియల్, సిమెంటు గుల్ల ను డాక్టర్ ముని రాజా అందజేశారు. మున్సిపాలిటీ అధికారులు మీద ఆధారప డకుండా దాతలే కల్వర్ట్ చేయడం చూసి ఆ వీధి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

దివ్యాంగునికి న్యాయం చేయండి

పి.డబ్ల్యు.డి ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు కే సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : చిరు వ్యాపారంతో జీవనోపాధి పొందుతున్న దివ్యాంగుడైన ఎం శ్రీనివాసులకు న్యాయం చేయాలని పి.డబ్ల్యు.డి ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కే సుబ్రహ్మణ్యం, కార్యదర్శి మురళి గౌడ్ అధికారులను కోరారు, మండల కేంద్రంలో అరుంధతి వాడకు చెందిన ఎం శ్రీనివాసులు కి మద్దతుగా శుక్రవారం పి. డబ్ల్యుడి ఫెడరేషన్ నాయకులు ఆయన్ని పరామర్శించి అతనికి జరిగిన అన్యాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అతనికి జరిగిన అన్యాయంపై స్థానిక ఎస్సై విశ్వనాథ నాయుడు, తహసిల్దార్ సుబ్రమణ్యం లకు వినతి పత్రం ద్వారా వివరించారు ఈ సందర్భంగా వారు అధికారులతో మాట్లాడుతూ దివ్యాంగుడు శ్రీనివాసులు తన కుటుంబ జీవనోపాధి కోసం బజారు వీధి లో గత 30 సంవత్సరాలుగా రేకుల షెడ్డు ద్వారా జీవనం పొందుతున్నాడు. వ్యాపార అభివృద్ధి కోసం మెరుగు పరుచుటకు రేకులు తొలగించగా, తోబుట్టువులే అన్యాయంగా ప్రవర్తించి దాడులకు పాల్పడ్డారు, వీరికి తగిన న్యాయం చేయాలని లేనిచో దివ్యాంగుల యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో కార్యాల యంతో నిరసనకు దిగుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కృష్ణమ నాయుడు, మహిళా అధ్యక్షురాలు సర స్వతి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సావిత్రిబాయి జన్మదినాన్ని

ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

విశాలాంధ్ర - ఏర్పేడు: సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించాలని స్టార్ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మాతా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పాపానాయుడుపేట జిల్లా ఉన్నత పరిషత్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ పాల్గొన్నారు.తనభర్త జ్యోతిరావు పూలే సహకారంతో బడుగువర్గాలకు చదువుచెప్పి చైతన్యం నింపిన మహాసాధ్వి సావిత్రి బాయి పూలే అని కొనియాడారు.విద్యార్థినులు ఆమె స్ఫూర్తితో బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, అప్పుడు మాత్రమే ఆమెకు ఘనంగా నివాళులు అర్పించినవారౌతారని హితవు పలికారు. విద్యార్థినీ, విద్యార్థులు చిన్నతనం నుండే సేవాభావం అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

లెర్నెట్ సంస్థతో ఎస్ కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒప్పందం

విశాలాంధ్ర-గూడూరు: జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రాల్లో అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు యువతకు స్వచ్ఛంద ఉపాధి కల్పించేందుకు శిక్షణ అందజేస్తున్న లెర్నెట్ స్కిల్స్ ఎన్జీవో సంస్థతో గూడూరు ఎస్ కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యు) కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శివప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎంప్లాయిబిలిటీ ఎన్హాన్సుమెంట్ ట్రైనింగ్ (జి.ఈ.ఈ.టి) ద్వారా కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు 15 రోజులపాటు ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. బ్యాంకింగ్ సెక్టార్ కాల్ సెంటర్ ఆపరేటింగ్ రిటైల్ సేల్స్ మార్కెటింగ్, ఐటీ, ఐ.టి.ఈఎస్, కంప్యూటర్ రంగాల్లో ఉపాధి కల్పిస్తారని తెలిపారు. ఇతర వివరాలకు కళాశాల స్కిల్ డెవలప్మెంట్ అధికారిని లక్ష్మిని సంప్రదించాలని కోరారు.

మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు

10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర - వి. కోట:మండలంలో వరుస ద్విచక్ర వాహనాలకు పాల్పడుతున్న దొంగను అరెస్టు చేసి అతని వద్దనుంచి పది ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు చోరీ చేసిన వాహనాలను విక్రయించే మరో వ్యక్తి ని శుక్రవారం అరెస్టు చేసినట్లు పలమనేరు డీఎస్పీ డి. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సరిహద్దు రాష్ట్రం తమిళనాడు లోని పేర్నాంబట్టుకు చెందిన వశీం ఈజీ మనీ కోసం ద్విచక్ర వాహనాలు దొంగిలించి జల్సాలకు పాల్పడే వాడిని పేర్కొన్నారు. అయితే ఇటీవల మండలంలోని అనేక ప్రాంతాల్లో అలాగే చుట్టుపక్కల గ్రామాల్లో ద్విచక్ర వాహనాలు చోరీకీ గురౌతున్నట్లు ఫిర్యాదులు అందుకున్న స్థానిక పోలీసులు ఈ విషయమై గట్టి నిఘా పెట్టారు.ఇదే విషయమై జిల్లా ఎస్పీ మణికంఠహచందోలు, , స్థానిక డిఎస్పీ దేగల ప్రభాకర్ రెడ్డి ల ఆదేశాలు, ఉత్తర్వుల మేరకు స్థానిక సిఐ సోమశేఖర్ రెడ్డి బృందం శుక్రవారం స్థానిక దుర్గమ్మ గుడి సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇటీవల వి. కోట మండల కేంద్రంలోని కే. జి. ఎఫ్ బస్టాండ్ లో దొంగతనానికి గురైన ఓ ద్విచక్ర వాహనంపై వి. కోట వైపు వస్తున్న పేర్నాంబట్టు కు చెందిన వశీం ను అనుమానాస్పదంగా అదుపులోకి తీసుకొని విచారించగా ద్విచక్ర వాహనాలను చోరీ చేసినట్లు వశీం ఒప్పుకొన్నాడని తెలిపిన డిఎస్పీ ప్రభాకర్ రెడ్డి హవశీం అనే దొంగ చోరీ చేసి పేర్నాంబట్టు లోని ఓ పాత లారీ షెడ్డులో దాచి ఉంచిన నాలుగు ద్విచక్ర వాహనాలు, అలాగే అదే ప్రాంతానికి చెందిన ప్రేమ్ కుమార్ అనే వ్యక్తి దగ్గర అమ్మకానికి పెట్టిన ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని. మొత్తం పది ద్విచక్ర వాహనాలు ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాహనాల విలువ రూ, 5 లక్షలు ఉంటుందని పత్రికలకు తెలిపారు.

రైతులకు సాగునిరు అందించే బాధ్యత తీసుకుంటాం

- ఎమ్మెల్యే కురుగొండ్ల

విశాలాంధ్ర - వెంకటగిరి : బాలయపల్లి మండలం మావూరమ్మ చెరువు , చిలమనూరు చెరువులకు తెలుగుగంగ నుండి సాగునిరు అందించేందుకు నీటిపారుదల శాఖ, తెలుగుగంగ శాఖ,అధికారులు, స్థానిక రైతులతో కలిసి ఊట్లపల్లి, గొల్లగుంట ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఎమ్మెల్యే మాట్లాడుతు. …ఈ చెరువులకి సాగునీరు అందించడం వలన సుమారు 2700 ఎకరాలకి పంట పండించుకొనే అవకాశం ఉంటుంది, ఆ గ్రామల రైతులకి జీవన ఉపాధితో పాటు వారి కుటుంబాలు సంతోషంగా ఉంటారు ఈ చెరువులకు సాగునిరు అందిచటం వలన 5 గ్రామాల మెట్ట భూములు సాగులోకి రానున్నాయి, కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రైతులకి తోడుగా ఉంటుంది అని తెలిపేరు ముఖ్యంగా రైతులకి నీరు అధించే కార్యక్రమం త్వరలో పూర్తి చేస్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమం లో బాలయపల్లి మండల క్లస్టర్ ఇంచార్జ్ సత్యం నాయుడు మండల మాజీ అధ్యక్షులు దాసరి రాజగోపాల్ నాయుడు, పార్లమెంట్ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి దాసరి ప్రభాకర్ నాయుడు ,మండల ప్రధాన కార్యదర్శి కూను శ్రీహరి, కోటంబెడు నాయకులు సురేంద్ర రెడ్డి, ఊట్లపల్లి నాయకులు మధు,నిడిగల్లు నాయకులు దాసరి కోటి, చిలమానూరు నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కిషోరి బాలికల్లో చైతన్యం తెద్దాం:సిడిపివో



విశాలాంధ్ర-తొట్టంబేడు: కిషోరి బాలికల్లో చైతన్యం తెద్దామని సీడీపీవో శాంతిదుర్గ పిలుపునిచ్చారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 'కిషోర వికాసం' అనే అంశంపై ఉపాధ్యాయులు, అంగన్ వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతిదుర్గ మాట్లాడుతూ కిషోరి బాలికలతో సంఘాలు ఏర్పాటు చేయడమే 'కిషోర్ వికాసం' ముఖ్య ఉద్దేశ్యమన్నారు.అంశాల పట్ల బాలికలకు అవగాహన కల్పించడం అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. అంతకుమునుపు తొట్టంబేడు ఎంపీడీవో సురేంద్రనాథ్ కిషోర వికాసం ఆశయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి భారతి, వైద్యాధికారి డాక్టర్ తేజ, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు రాజేశ్వరి, ఉష పాల్గొన్నారు.

పలమనేరుకే తలమానికంగా నిలవనున్న కైగల్

ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం హబ్ గా కైగల్ ప్రాంతం అభివృద్ధి-వీలైనంత త్వరగా ప్రాజెక్టు ఏర్పాటు
రెవిన్యూ సదస్సులో పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి

విశాలాంధ్ర- పలమనేరు : బైరెడ్డిపల్లి మండలంలోని కైగల్ ప్రాంతం పలమనేరు నియోజకవర్గానికే తలమానికంగా నిలబడనుందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. కైగల్ పంచాయతీ కేంద్రంలో జరిగిన రెవెన్యూ సదస్సులో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… రెవిన్యూ సమస్యలు అధికం కావడానికి వైకాపా ప్రభుత్వ నిర్ణయాలే కారణమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి గ్రామంలోనూ కోకొల్లలుగా రెవిన్యూ సమస్యలు నెలకొన్నా యన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాడంతో పాటు ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ను సైతం తీసుకురావడం జరిగిందన్నారు. ఇక కైగల్ ప్రాంతంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. ఎందుకంటే భవిష్యత్ లో ఈ ప్రాంతం పలమనేరులోనే తలమానికంగా నిలబడనుందని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటుతో పాటు టూరిజం హబ్ గా కైగల్ అభివృద్ధి చెందుతుందని ఇప్పటికే ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడమైందన్నారు. వీలైనంత త్వరగా కైగల్ ప్రాజెక్టు పనులు పూర్తి చేయడమే గాక హంద్రీనీవాను అనుసందానంతో బైరెడ్డిపల్లి, వీ.కోట మండలాలకు తాగు తాగునీటికి ఇబ్బందులు ఉండ బోవన్నారు. కాబట్టి ఇప్పుడు ప్రతి ఒక్కరు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికా రులతో పాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కిశోర గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, వీకోట మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, సీనియర్ నాయకులు రాంబాబు తదితరులున్నారు.

గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలపాలి

రేపు జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి
- సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా.

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు నియోజకవర్గాన్ని ప్రజల కోరిక మేరకు నెల్లూరు జిల్లాలో కలపాలని దీనిపై అన్ని పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ గూడూరు పట్టణంలోని షాదీ మంజీల్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కాలేషా పేర్కొన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా అధ్యక్షతన అఖిలపక్ష నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం గూడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలిపిందని దీనివల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.సిఎం చంద్ర బాబు , యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ బాబు గూడూరు కి వచ్చినప్పుడు గూడూరు ను నెల్లూరు జిల్లా లో కలుపుతామని హామీ ఇవ్వడం జరిగిందని, ఆ హామీను వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. అనంతరం టీడీపీ నాయకులు పులిమి శ్రీనివాసులు , బిల్లు చెంచు రామయ్య లు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల గూడూరును తిరుపతి జిల్లాలో కలపడం జరిగిందని పేర్కొన్నారు. గూడూరు ప్రజల కోరిక మేరకు గూడూరును నెల్లూరు జిల్లా లో కలిపేందుకు ఇప్పటికే శాసనసభ్యులు సునీల్ కుమార్ సీఎం దృష్టికి తీసుకుపోవడం జరిగిందని, సాధ్యమయ్యేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్ , ఏ. ఐ.టి.యు. సి నియోజక వర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య , సీపీఎం నాయకులు పామంజి మణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంటా శ్రీనివాసులు రెడ్డి ,చంద్రశేఖర్, వేమయ్యా , బి.ఎస్పీ నాయకులు భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నెలబల్లిలో జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర-పెళ్లకూరు: మండలంలోని నేలబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు కవిత ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గణితోపాధ్యాయులు జీలుగ శ్రీరాములు తల్లి జీలుగ సుభద్రమ్ జ్ఞాపకార్థంగా విద్యార్థులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు విజయలక్ష్మి ,ఆదిలక్ష్మి , మణి ,సరళ, ధనలక్ష్మి, మల్లికార్జున్, ఖాదర్ బాషా, వెంకటరమణ, శ్రీరాములు , మధ్యాహ్న భోజన నిర్వాహ కులు, సుజాత బత్తెమ్మ ఆయా రాజేశ్వరమ్మ, వాచ్మెన్ మురళి, సి ఆర్ పి మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

విశాలాంధ్ర-పుత్తూరు: రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశాలకు వేతనాలు పెంచుతామని ఉద్యోగానికి భద్రత కల్పిస్తామని ఆశాల సమస్యలన్నింటినీ పరిష్కరి స్తామని.నారాచంద్రబాబునాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని తక్షణం నెరవేర్చాలని ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందా మరి డిమాండ్ చేశారు. ఈరోజు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నగరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జనరల్ బా డి సమావేశం విజయలక్ష్మి రూప అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందా మరి నాయకులు రూప విజయలక్ష్మి రాజేశ్వరి ఇంద్ర పుష్ప రేణుక సుబ్బలక్ష్మి జయప్రద తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య ఆలోచనలను తగ్గించడానికి

అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో సీ-ఫార్ బిల్డింగ్, మీటింగ్ హాల్ నందు "ఆత్మహత్య ఆలోచనలను తగ్గించడానికి ప్రాణ ఆధారిత వేద పరిష్కారాలు" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు.కార్యక్రమానికి ముఖ్య అథితిగా విచ్చేసిన డైరెక్టర్, ఫ్యాకల్టీ రీసెర్చ్ పబ్లికేషన్స్, ఎస్.వి. వేదిక్ యూనివర్శిటి, తిరుపతి డా.ఎ. వెంకట రాధేశ్యామ్ మాట్లాడుతూ… ఆత్మహత్యను అర్థం చేసుకోవడంలో సాహిత్య, మత మరియు సాంస్కృతిక నైతికతలను మెచ్చుకోవాల్సిన అవసరం ఉందని, రామాయణం మరియు మహాభారతంలోని గోప్ప ఇతిహాసాలలో ఆర్మహత్య ప్రస్థావన వుందని తెలియజేశారు. ఆత్మహత్యలు ముఖ్యంగా యువకులలో ప్రధానంగా వుంటుందని వీరు చదువు. ప్రేమ, వ్యసనాలు, ఒత్తిడి ప్రదానకారణాలుగా చెప్పవచ్చునన్నారు. వీటిని నివారించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై వుందని ఉద్ఘాటించారు.స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 8 లక్షల మంది ప్రతి సంవత్సరం ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. అపర్ణ ఆర్ భిట్లా , ఎస్.పి.ఎం.సి. డబ్ల్యూ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఉషాకళావత్, బయో ఇన్ఫర్మేటిక్స్ విభాగాధిపతి డా.ఉమా మహేశ్వరీ, బయో టెక్నాలజీ విభాగాధిపతి డా. శర్మ, ఫిజియోథెరపి కళాశాల ప్రిన్సిపాల్ డా.మాధవి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.సుధా రాణి, డెంటిస్ట్రీ విభాగాధిపతి డా. మధు బాబు, సైక్రియాట్రి విభాగపు డా. దుర్గాంజలి, డా.వర్ష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ సిబ్బందికి క్యాలెండర్‌లు,స్వీట్స్ పంపిణీ

విశాలాంధ్ర - చంద్రగిరి: పారిశుద్ధ్య కార్మికులు సేవలు మరువలేనివని సర్పంచ్ మల్లం దీపిక చంద్రమౌళి రెడ్డి తెలిపారు. తొండవాడ సచివాలయంలో సర్పంచ్ మల్లం దీపిక రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పారిశుద్ధ కార్మికులు, పంచాయతీ సిబ్బందికి 2025 నూతన సంవత్సరం సందర్భంగా టిటిడి క్యాలెండర్ లు మరియు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నర్సంగాపురం సింగిల్ విండో మాజీ చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లం దీపికా రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రతకు కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొందు సుధాకర్ రెడ్డి, స్థానికులు సెక్రటరీ భానుప్రియ, వార్డు మెంబర్లు మరియు పారిశుద్ధ కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆషా కార్యాలయంలో సావిత్రిబాయి పూలేకు నివాళులు

విశాలాంధ్ర-రేణిగుంట: భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం రేణిగుంట పట్టణంలోని ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల ఎంఈఓ ఇందిరా దేవిని ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రంగనాథ్,ఆషా సంస్థ సూపర్వైజర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాజీనామా చేయాలి

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లో గత కొద్దిరోజులుగా అక్రమంగా తరలిస్తున్నటువంటి స్క్రాప్ పై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి ఎస్వీ యూనివర్సిటీ రిజిస్టర్‌తో వాగ్వాదం చేశారు. ఎస్ వి యూనివర్సిటీలో కొద్ది సంవత్సరాలు నుండి ఉన్నటువంటి స్క్రాప్‌ని అధికారులు వారి యొక్క ఆదాయ వనరులుగా మార్చుకున్నారని, దాదాపు 60 లక్షల రూపాయల విలువ ఉన్నటువంటి స్క్రాప్ ని అధికారులు వారి యొక్క లాభాల కోసం కేవలం 8.10 లక్షల ధరకు అమ్మి వేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా అంతర్గతంగా చర్చలు జరుపుకొని నచ్చిన వ్యక్తులకి టెండర్లు ఇచ్చి యూనివర్సిటీ అధికారులకి ముడుపులు అందితే చాలు అన్నట్టుగా వ్యవహరించి యూనివర్సిటీ ఆస్తిని పూర్తిగా కొల్లగొట్టడం సరైన పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్క్రాప్ టెండర్ ను రద్దు చేసి సరైన పద్ధతిలో స్క్రాప్ టెండర్ నిర్వహణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ దోపిడీకి కారణమైనటువంటి వారందరినీ వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్ కుమార్,ప్రవీణ్ కుమార్, గుజిరి వ్యాపారుల సంఘం జిల్లా కార్యదర్శి అల్లా బక్షు,వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు ప్రేమ్, భారతీయ దళిత విద్యార్థి సేవా అధ్యక్షులు యుగంధర్, ఓ బి సి నాయకులు తిరుమలేష్ డిమాండ్ చేశారు.

శ్రీకాళహస్తి ఖ్యాతిని మరింత పెంచుదాం

-బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో శ్రీకాళహస్తి ఖ్యాతిని మరింత పెంచాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్పీబీఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లాస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ తన భర్త బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఇదే పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత స్థానాలను అలంకరించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు అద్భుత ప్రదర్శనలకు ముగ్ధురాలయ్యారు. ప్రదర్శనలు జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి అటు జాతీయస్థాయిలోనూ ఉత్తమ ప్రదర్శనలుగా నిలిచి ఖ్యాతిగడించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో కేవీఎన్ కుమార్, డీవైఈవో ప్రభాకర్ రాజు, జడ్పీటీసీ సభ్యులు వెంకటసుబ్బారెడ్డి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ విమల రెడ్డి, శ్రీకాళహస్తి పాలసరఫరాదారుల సంఘం మాజీ అధ్యక్షులు మునిరాజా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

-ఏ. ఐ . వై.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి రవి

విశాలాంధ్ర-గూడూరు: జనవరి 24 25 తేదీలలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరుగుతున్న అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా 2వ మహాసభల ను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి రవి కోరారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయం లో గూడూరు నియోజకవర్గ ఏఐవైఎఫ్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి శశి కుమార్ మాట్లాడుతూ మహాసభ ల ఫిబ్రవరి 6. 9 తేదీల్లో శ్రీకాకుళంలో జరుగుతున్న అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ మహాసభలను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. రాజదాని,పోలవరం నిర్మణానికి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు సమీకరించాలని పేర్కొన్నారు.,మతోన్మాదం కు వ్యతిరేకంగా, రాజ్యాంగ పరిరక్షణ,కార్పొరేట్ వ్యక్తుల నల్ల ధనం పునః పంపిణి చేయాలని,రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీని వివిధ అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రుపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ , ఏ. ఐ. వై.ఎఫ్ జిల్లా సహాయక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, ఏ ఐటియుసి నియోజక వర్గ అధ్యక్షులు ఎంబెటి చంద్రయ్య, ఏఐటియుసి నియోజక వర్గ కార్యదర్శి నారాయణ, యశ్వంత్, బాలాజీ , తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే బాటలో నడుద్దాం

-మిద్దెల హరి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సంఘ సంస్కర్త, భారత తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే బాటలో నడుద్దామని స్కిమ్స్ కళాశాల కరస్పాండెంటు మిద్దెల హరి అన్నారు. శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి వద్ద గల స్కిమ్స్ కళాశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మిద్దెల హరి మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేశారన్నారు. సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడవాలని మిద్దెల హరి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టరు శ్రీకుమార్, ఎంసీఏ విభాగాధిపతి సునీల్ కుమార్, ఏవో సౌందర్యరాజు, ఈశ్వరయ్య, మహిళ అధ్యాపకులు ఏ.రోజా, ఎ.సాయి కుమారి, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా ప్రదాత సావిత్రి బాయి పూలే

-బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్య ద్వారా సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన విద్యా ప్రదాత, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు సావిత్రి బాయి పూలే అని బొజ్జల బృందమ్మ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ... జ్ఞాన సముపార్జన ద్వారానే మానవుడు ఉన్నత స్థితిని సాధిస్తాడనే సావిత్రిబాయి పూలే సూక్తి ద్వారా మనమంతా ప్రేరణ పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాలికలకు పాఠశాలల్లో ప్రవేశం నిషిద్ధం అని చెబుతున్న రోజుల్లోనే తన భర్త ప్రోద్భలంతో సావిత్రిబాయి పాఠశాలలో చేరారన్నారు. విద్యార్థిగా ఉంటూ తన భర్త ఇచ్చిన నల్లజాతీయులు మానవహక్కుల పోరాటయోధుడు థామస్ క్లార్క్‌సన్ ఉద్యమ చరిత్రను చదివి... తద్వారా స్ఫూర్తి పొందిన ఆమె మానవహక్కుల పోరాటయోధురాలిగా మారారన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు కూడా ఆమె ఎంతో కృషి చేశారని బొజ్జల బృందమ్మ చెప్పారు. ఆమె సంఘ సంస్కర్తగా భర్త జ్యోతిభాపూలే మరణించిన సమయంలో తన భర్తకు తానే స్వయంగా చితిపెట్టి మరో విప్లవానికి తెరలేపారని ఆమె చెప్పారు. ఇలాంటి మహోన్నత వ్యక్తిత్వం కలిగిన సావిత్రిబాయి పూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని బొజ్జల బృందమ్మ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మిన్నల్ రవి, పేట బాలాజీరెడ్డి, ఉమేష్ రావు మోరే, బుజ్జి, ముని రాజా యాదవ్, తీర్థం వెంకటేశ్వర్లు, ఎంఎస్ రెడ్డి, దొరై రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 జిల్లా అధ్యక్షుడు కిరణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మండల విద్యాశాఖ అధికారులు విజయకుమార్, మనోజ్కుమార్ ఆధ్వర్యంలో ఏపీటీఎఫ్ నాయకులు కలసి కాలమానపట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. అలాగే ఐఆర్, పీఆర్సీ కమిటీ వేయాలని, జీవో నంబర్ 117ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు కోటేశ్వరరావు,గాయత్రిదేవీ, సునీత, ద్రాక్షాయణి,కేశవులు, నరేంద్ర, బాబు. ఫెడరేషన్ మండల అధ్యక్షులు బాబు, ప్రధాన కార్యదర్శి కదిరివేలు, గౌరవ అధ్యక్షుడు ఆనంధయ్య, నాయకులు దొరబాబు,ధనంజయులు, రామమూర్తి, మేనక, శ్రీదేవి, గిరిబాబు, మాండవ్య, పలువురు పాల్గొన్నారు.

కరుణాకర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి గారిని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మి తిరుపతిలోని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి గారికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గాండ్ల కులస్తుల అభివృద్ధికి తమ వంతు కృషి

ఎమ్మెల్యే ఎన్. అమరనాథ రెడ్డి

విశాలాంధ్ర-పలమనేరు : గాండ్ల కులస్తుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఏవిసి ఫంక్షన్ హాల్లో గాండ్ల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గాండ్ల కులస్థుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిగా పలమనేరు శాసన సభ్యులు .ఎన్. అమరనాథ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గాండ్లకులస్థుల సంక్షేమానికి, అభివృద్ధికి, అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. అనంతరం గాండ్ల సంక్షేమం సేవా సంఘం 2025 నూతన క్యాలెండరు ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు రాజేంద్రన్, అమరేంద్ర బాబు, కోదండరామయ్య, మురళీకృష్ణ ,జగన్ మోహన్, ఆర్.బీ.సి. కుట్టి, టికే షణ్ముగం, గురు,వెంకటాచలం,గణేష్, మూర్తి, కేశవ ఉన్నారు.

ముక్కంటి సేవలో కేకే చౌదరి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీ శ్వరస్వామిని శుక్రవారం రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఛైర్మన్ కేకే చౌదరి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చిట్టత్తూరు బాలాజీ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో తీర్థాల వద్ద మరింత మెరుగైన సౌకర్యాలపై టిటిడి ఈవో సమీక్ష

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమలలో తీర్థాలు, ఉప ఆలయాల నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై టీటీడీ ఈవో జె. శ్యామలరావు అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. తిరుమల లోని అన్నమయ్య భవన్‌లో శుక్రవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తిరుమలలోని ఆకాశ గంగ, పాప వినాశనం, చక్ర తీర్థంలలో పార్కింగ్, లైటింగ్, పచ్చదనం, క్యూలైన్లు, సూచిక బోర్డులు, ఉప ఆలయాలలో ప్రసాద దిట్టం, పలు నిర్మాణ పనులు తదితర అభివృద్ధి కార్యక్రమాల చర్చించారు. ఈ కార్యక్రమంలో సీఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో కళ్యాణ కట్ట వెంకట్రామయ్య, అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో రెవెన్యూ సదస్సులకు 472 అర్జీలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లాలో గ్రామ, మండల స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి శుక్రవారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా నేడు 35 గ్రామ సభలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలకు భూసమస్యలు పరిష్కరించుకోనుటకు అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రెవిన్యూ సదస్సులలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ, సంబంధిత అధికారులు పాల్గొని విజయవంతంగా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించారన్నారు. తిరుపతి జిల్లాలో మొదటి రోజు నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 15665 అర్జీలు అందాయని అందులో నేడు 472 అర్జీలు వచ్చాయని అందులో అసైన్మెంట్ ఆఫ్ హౌస్ సైట్స్ పై-27, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై -73, క్యాస్ట్ వెరిఫికేషన్ -2,మీ సేవ ద్వారా రెవెన్యూ పై -1, రీ సర్వే పై -29, ల్యాండ్ గ్రాబింగ్ పై -6, ఫాం 22ఎ పై -5, ఆర్ ఓ ఆర్ పై -255, ఇనాం పై -2, ఇతర విషయాలకు సంబంధించి 67 వచ్చాయని తెలిపారు. ఈరోజుమరియు ముందుగా వచ్చిన మొత్తం అర్జీలలో 617 అర్జీల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడం జరిగిందని మిగిలిన అర్జీల సమస్యలను కాల పరిమితి లోపల సంబంధిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఫిబ్రవరి 23న జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం

జిల్లా మహాసభలకు సన్నద్ధం కండి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ పిలుపు

విశాలాంధ్ర-తిరుపతి: భవన నిర్మాణ కార్మిక సంఘం ఫిబ్రవరి 23వ తేదీన అత్యంత ఘనంగా జరపడానికి భవన నిర్మాణ కార్మికులందరూ సన్నద్ధం కావాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం బైరాగి పట్టేడ లోని ఏఐటీయూసీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రధానంగా నిర్మాణ రంగంలో లక్షలాదిమంది కార్మికులు ఉన్నారని వారి అవసరాలను తీర్చడంలో ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందుతున్నాయని తీవ్రంగా విమర్శించారు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం సంఘం శక్తి వంచన లేకుండా పనిచేస్తూ కార్మికులకు అందుబాటులో ఉండాలని సూచించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని సంక్షేమ బోర్డు నిర్వహణలో కూడా పూర్తి లోపభోయిష్టంగా ఉన్నదని ఆయన దుయ్యబట్టారు నిర్మాణంలో ఉన్న భవనాల నుండి సెస్ రూపేణ వసూలు చేస్తున్న డబ్బులను ప్రభుత్వాలు దుర్వినియోగం చేస్తూ అసలైన కార్మికుల కు నష్టపరిహారం అందించడం లేదన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గ మహాసభలు మండల మహాసభలు త్రికరణ పూర్తి చేసి ఫిబ్రవరి 23 జిల్లా మహాసభలకు సన్నద్ధం కావాలని అదేవిధంగా సంఘం సభ్యత్వం కూడా మహాసభల లోపు పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆ ప్రకారం సభ్యత్వం పూర్తి చేసుకొని మహాసభలు జరుపుకోవాలని ఆయన సూచించారు. ప్రధాన నగరాలలో భవన నిర్మాణ కార్మికులకు షెల్టర్లు ఏర్పాటు చేయడం అక్కడ అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వాలు ఆ దిశగా పనిచేయకపోవడం బాధాకరమన్నారు తక్షణమే ప్రతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్మికులకు వసతి షెల్టర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీరాములు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెండింగ్లో ఉన్న క్లైమ్స్ పై కార్మికులందరికీ న్యాయం చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడు మాసాలు గడుస్తున్న పెండింగ్ క్లైమ్ సమస్యను పరిష్కరించకపోవడం దారుణం అన్నారు రాష్ట్రవ్యాప్తంగా 42 వేలు పెండింగ్లో ఉన్నాయని 22 లక్షల నలభై నాలుగు వేల మంది పైగా లేబర్ ఆఫీసులలో సంక్షేమ బోర్డు కార్డులు నమోదు చేసుకున్నారని గుర్తు చేశారు గ్రామపంచాయతీ లలో కట్టిన సెస్ డబ్బులను లేబర్ ఆఫీసు కు పంపించకుండా పంచాయతీలలో కూడా ఆ నిధులు దుర్వినియోగం కాపాడు తున్నాయని ఇది ప్రభుత్వానికి మంచిది కాదని తక్షణమే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు సక్రమంగా జరపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా భవన నిర్మాణ కార్మికులు ఇల్లు లేని పేదవాళ్లు లక్షలాది మంది ఉన్నారని వారందరికీ కూడా ఎన్నికల హామీల్లో భాగంగా పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇస్తామన్న హామీని భవన నిర్మాణ కార్మికులకు వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు రవి నాగేంద్ర చంద్రబాబు హరిబాబు ప్రకాష్ రమణయ్య వెంకట కృష్ణయ్య మాల్యాద్రి ఏసు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి మార్గదర్శి సావిత్రిబాయి పూలే

చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర-చిత్తూరు: మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, కుల వివక్ష, పితృస్వామిక పీడలపై పోరాడిన వీరనారి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆ మహనీయురాలికి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వం కోసం పోరాటమనే ఆయుధాన్ని ధరించిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకున్న తరుణంలో మహిళా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. జ్ఞాన జ్యోతి సావిత్రి బాయి పూలే ఆశయాల సాధనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పూలే దంపతుల సేవలను, త్యాగాలను గుర్తు చేసుకున్నారు. భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని, లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికిస్ఫూర్తిదాయకమని తెలిపారు. సావిత్రిబాయి ఆశయాలను సాధించేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. మహిళల సాధికారత, ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు అవసరమైన నైపుణ్యాల వృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టిందన్నారు. బీసీలు, బడుగు, బలహీన వర్గాల సామాజిక, రాజకీయ అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలియజేశారు.

విద్యార్థులే భవిష్యత్తు శాస్త్రవేత్తలు కావాలి

జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తయారుచేసిన రాకెట్ నమూనాను జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ పరిశీలించి విద్యార్థులను అభినందించారు. శుక్రవారం శ్రీకాళహస్తిలోని బాలురు ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా కల్లివెట్టు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రూపొందించిన రాకెట్ నమూనా పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రాకెట్ నమూనాను సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులే భవిష్యత్తు శాస్త్రవేత్తలని కావాలని కొనియాడారు విద్యార్థి దశలోనే వారిలోని పరిశోధకులను టీచర్లు వెలికి తీయాలని సూచించారు. నిర్వహించిన బాల వైజ్ఞానిక ప్రదర్శన, జిల్లా స్థాయి ఇన్స్పైర్ ప్రదర్శనను ఆయన ప్రారంభించారు, విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా మార్చేందుకు ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్, ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, నాదెండ్ల మురళి, లక్ష్మయ్య, దాను విద్యార్థులు పాల్గొన్నారు.

శ్మశానవాటికలను పరిశుభ్రంగా ఉంచండి

విశాలాంధ్ర-తిరుపతి కార్పొరేషన్: నగరపాలక సంస్థ పరిధిలోని శ్మశాన వాటికలను పరిశుభ్రంగా ఉంచాలని, గుంతలుగా ఉన్న రాజన్న పార్క్ రోడ్డు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ప్రజలు అందించే వినతుల మేరకు శుక్రవారం పలు ప్రాంతాల్లో అధికారులతో కలసి కమిషనర్ స్వయంగా పరిశీలించారు. న్యూ బాలాజి కాలనీలోని శ్మశానం, రాజన్న పార్కు, పక్కనున్న రోడ్డు, గరుడ వారధి అప్ ర్యాంప్ సమీపంలో చేపల విక్రయాలను, దామినేడు వద్ద ఇందిరమ్మ గృహాలను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను స్వయంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు. న్యూ బాలాజి కాలని శ్మశానంను పరిశుభ్రంగా ఉంచాలని, వచ్చే ప్రజలకు వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించామని అన్నారు. రాజన్న పార్కు వద్ద త్రాకు నీటి వసతి ఏర్పాటు చేయాలని, పక్కనే ఉన్న రోడ్డు గుంతలమయంగా ఉందని, రోడ్డు ఏర్పాటు చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే మూడు రకాల డోర్ నంబర్లను ఉన్నాయని, వాటిని పరిశీలించి ఒకే డోర్ నంబర్ ఉండేలా చూస్తామని అన్నారు. దామినేడు ఇందిరమ్మ గృహాలను పరిశీలించామని, ఎన్ని గృహాల్లో నివాసం అన్నారు, ఎవరు కాపురం ఉంటున్నారు, ఖాళీగా ఎన్ని ఉన్నాయని సర్వే చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, తుడ ఇ.ఇ రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, డి.ఈ.లు మధు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.